మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

పేదలకు సంక్షేమ ఫలాలు

- అమరుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ
- అధికారుల సమన్వయంతో ముందుకెళ్లాలి
- ఇకపై భూముల విషయంలో ఎలాంటి తప్పులు జరగవు
- ప్రజాపాలన దినోత్సవంలో మంత్రి జూపల్లి కృష్ణారావు
- హాజరైన ఎమ్మెల్యేలు, కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు17 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అమలు చేస్తున్న పథకాలను సత్వరమే అర్హులకు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం ఆయన ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్‌లో సమీపంలోని పాలకొండ వద్ద ఉన్న సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో వివిధ అంశాలపై ఆయన సమీక్షించారు. అమరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, వారి త్యాగాలను స్మరించుకుంటూ ప్రజాపాలనను జరుపుకుంటున్నామని, ప్రజలకు ప్రజాపాలనను పునరంకితం చేయాలని అన్నారు. ముఖ్యంగా ప్రజల నుండి వచ్చే విజ్ఞాపనలకు సత్వరం పరిష్కారం చూపించాల న్నారు. ప్రతి అధికారి తన పరిధిలో ఉన్న సమస్యలను అక్కడి కక్కడే పరిష్కరించాలని చెప్పారు. ప్రత్యేకంగా అర్హులకు పథకాలను జాప్యం లేకుండా చేరువ చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకా లకు విస్తృతప్రచారం కల్పించాలని ఆదేశించారు. జిల్లా యంత్రాం గం సమన్వయంతో ముందుకెళ్లాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపుని చ్చారు. మండల, గ్రామస్థాయిలో ప్రజల సమస్యలకు వెంటనే స్పందించాలని, ముఖ్యంగా భూములకు సంబంధించిన సమస్యలపై ఎలాంటి తప్పులు జరగకుండా చర్యలు తీసుకోవాలని, గతంలో మాదిరి కాకుండా, ప్రజల నుండి వచ్చే విజ్ఞాపనలు వెంటనే పరిష్కారం కావాలన్నదే తమ అభిమతమని మంత్రి తెలిపారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అధికారులు వారికి కేటాయించిన బాధ్యతలు, విధులను సక్రమంగా నిర్వర్తించాలని, వారి శాఖలకు సంబంధించిన అంశాలపై స్పష్టమైన అవగాహన పెంచుకోవాలని కోరారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు సంబంధించిన తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సమస్యలను త్వరగా పరిష్కరించాలని, అధికారులు ఈ అంశాల పట్ల తక్షణమే స్పందించాలని కోరారు. జడ్చర్ల ఎమ్మెల్యే జె.అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సంబంధించిన అన్ని అంశాల పట్ల అధికారులు సత్వర చర్యలు తీసుకుని ప్రజలకు మేలు జరిగేలా చూడాలని కోరారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు జిల్లా అధికార యంత్రాంగం త్వరితగతిన స్పందించి నష్టాన్ని నివారించుకోగలిగామని, అలాగే పంట నష్టం, ఇండ్లనష్టం, ఇతర నష్టాలపై ప్రభుత్వానికి నివేదిక సైతం వెంటనే పంపించినట్లు తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలలను తనిఖీ చేసే బాధ్యతను జిల్లా అధికారులకు అప్పగించామని, సీజనల్ వ్యాధులు అరికట్టడంలో విజయవంతం అయ్యామని తెలిపారు. శానిటేషన్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు.

ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

- నాగర్‌కర్నూల్ జిల్లా అన్ని రంగాల్లో, అభివృద్ధి పథంలో మొదటి స్థానం
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి

జాతీయ పతకావిష్కరణ చేస్తున్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా అన్ని రంగాల్లో, అభి వృద్ధి పథంలో మొదటి స్థానంలో ఉందని, ఈ విషయంలో అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయ సహకారం ఎంతో ఉందని పరుస్తామని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి అన్నారు.మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసులగౌరవ వందనాన్ని స్వీకరించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను వివరించారు.తెలంగాణ తల్లి, జాతిపిత మహాత్మాగాంధీ, అంబేద్కర్, సర్దార్ వల్లభాయి పటేల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించి తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, సూపరింటెండెంట్ ఆఫ పోలీస్ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, డీఎఫ్ఓ రోహిత్‌గోపిడి, జిల్లా అదనపు కలెక్టర్ దేవసహాయం, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలి

- అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు

విద్యార్థినిలతో కలిసి భోజనం చేస్తున్న అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు

ఇటిక్యాల సెప్టెంబర్ 17,ప్రభాతవార్త: కస్తూర్బా పాఠశాలలో చదువుకునే బాలికలు పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అలాగే మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం వండి పెట్టాలని అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం ఉంబవల్లి మండల పరిధిలోని కలుగొట్ల గ్రామ సమీపంలో ఉన్న కస్తూరిబా పాఠశాలను అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు తనిఖీ చేశారు. అలాగే పాఠశాల పైన ఉన్న నీటి ట్యాంకును పరిశీలించిన ఎమ్మెల్యే విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కస్తూర్బా పాఠశాలలో చదువుకుంటున్నా విద్యార్థినిలను చూసేందుకు తల్లిదండ్రులు వచ్చే రోడ్డు అధ్వానంగా ఉందని రావడానికి ఇబ్బందులు ఉండటంతో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. సమస్యపై జిల్లా కలెక్టర్ దృష్టికి ఎమ్మెల్యే తీసుకుపోయి గ్రామం నుండి కస్తూర్బా పాఠశాల వరకు 5 లక్షల రూపాయలతో మెటల్ రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరు చేయించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు గజేందర రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, అబ్దుల్ మజీద్ రఘురెడ్డి, శ్రీను అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి ప్రముఖుల పరామర్శ

లక్ష్మారెడ్డిని పరామర్శిస్తున్న జితేందర్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి,సెప్టెంబరు 17 ప్రభాతవార్త: మాజీ మంత్రి లక్ష్మారెడ్డిని నాగర్‌కర్నూల్ ఎంపి మల్లురవి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితెందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు నాగం జనార్ధన్‌రెడ్డి తదితర ముఖ్య నాయకులు పరామర్శించారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఆవంచ గ్రామంలో లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతారెడ్డి మరణంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. శ్వేతారెడ్డి చిత్రపటం వద్ద పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి వెంట సంగీత నాటక అకాడమీ మాజీ ఛైర్మన్ బాద్మి శివకుమార్, మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య, నాయకులు ఉన్నారు. అదేవిధంగా టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దండు దతేందర్, బిజి రామాంజనేయులుతో పాటు యూనియన్ నాయకులు మణిప్రసాద్,గిరి ప్రసాద్, సతీష్‌రెడ్డి, రాజేష్, లక్ష్మారెడ్డికి తమ ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. జడ్చర్ల ఎంఈఓ మంజులదేవి, అక్షర కాన్సెప్ట్ స్కూల్ డైరెక్టర్ రేణుక తమ కుటుంబ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి లక్ష్మారెడ్డిని పరామర్శించారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

హాజరైన ఎమ్మెల్యే యెన్నం, మైనార్టీ కార్పోరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 17 ప్రభాతవార్త : మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని మనందరం కలిసి చేసుకోవడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మిలాద్ ఉన్ నబి పర్వదినాన్ని పురస్కరించుకుని ఖౌమి ఏక్తా కమిటి ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన వేదికలపై నుంచి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. మైనార్టీ కార్పోరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్‌తో పాటు కలిసి వేదిక దగ్గర ఏర్పాటు చేసిన షర్బత్ వితరణలో పాల్గొని చిన్నారులు, పెద్దలకు వితరణ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్, సత్తూరు చంద్రకుమార్‌గౌడ్, ఫయాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, అజ్మత్ అలీ పాల్గొన్నారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన - అర్బన్ 2.0 కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వ శ్రీకారం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ 2.0 కార్యక్రమాన్ని ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ 5 సంవత్సరాల్లో రూ.10లక్షల కోట్లతో కోటి పట్టణ గృహాలను నిర్మించేందుకు ప్రణాళిక రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో భారతదేశం ముందంజలో ఉందని, పట్టణంలో నివసించే పేదలకు మధ్య తరగతి ప్రజలకు బాసటగా నిలిచేందుకు ఈ పథకం ప్రవేశ పెట్టారన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో సమావేశ మందిరం నుంచి అదనపు కలెక్టర్ దేవసహాయం, మున్సిపల్ శాఖ అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

శృతి మరణంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలి

జడ్చర్ల,సెప్టెంబరు17 ప్రభాతవార్త: గచ్చిబౌలిలోని రెడ్‌స్టోన్ హోటల్‌లో సోమవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన జడ్చర్లలో నివాసముంటున్న శృతి మృతిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీరెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శృతి మృతిపై ఆమె తల్లిదండ్రులు అత్యాచారం, హత్యగా అనుమానిస్తున్న నేపథ్యంలో ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఇదే విషయమై మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణమ్మ బాధ్యత కుటుంబ సభ్యులతో మాట్లాడారని న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. ఈ కేసులో బాధితులకు న్యాయం జరిగే వరకు తాము అండగా ఉంటామన్నారు.

ఎమ్మెల్యేపై బురద చల్లడం మానుకోవాలి

- 523 సర్వే నంబర్‌పై ఎమ్మెల్యేకు ఏం సంబంధం
- మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 17 ప్రభాతవార్త: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిపై బిఆర్ఎస్ నాయకులు బురద చల్లడం మానుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ అరవింద్‌కుమార్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. 523 సర్వే నంబర్‌లో జరిగిన కేసులకు సంబంధించి ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదన్నారు. సర్వే నంబర్‌లో దళారులు పేదవారిని మోసం చేసి ఆ ప్రభుత్వ భూములను కాజేస్తుండడంతో ప్రభుత్వ అధికారులు విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. ఆ స్థలాల్లో ఇబ్బందులు పడిన పేదవారికి న్యాయం చేస్తామని, ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామని ఎమ్మెల్యే చెప్పడం జరిగిందన్నారు. ఎన్నికలు వస్తున్నాయని గత ప్రభుత్వం అభివృద్ధి పేరుతో హడావిడి చేసినట్లు ఆరోపించారు. ఎలాంటి ప్రొసీడింగ్స్ లేకుండా శంకుస్థాపనలు చేశారని, ఆ రూ. 100 కోట్లు ఎక్కడ అని ప్రశ్నించారు. పైపైన మెరుగులు దిద్దారని ఆరోపించారు. ఇటీవలే పట్టణంలో భారీ వర్షాలకు వరదలు వస్తే ఎమ్మెల్యే వెంటనే కౌన్సిలర్లు, అధికారులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యేను విమర్శిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. సమావేశంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, నాయకులు లక్ష్మణ్ యాదవ్, విజయ్‌కుమార్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి

- ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు ఎ.పి.జితేందర్‌రెడ్డి
- ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

జాతీయ జెండాకు అభివాదం చేస్తున్న జితేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీలు

గద్వాల,సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతిహామీని కాంగ్రెస్ ప్రభుత్వం , సిఎం రేవంత్ రెడ్డి అమలు చేసి చూయిస్తున్నారని ఢిల్లీలో ప్రభుత్వ ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మరియు ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఎపి జితేందర్ రెడ్డి పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మరియు క్రీడా వ్యవహారాల సలహాదారు ఎ.పి.జితేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అమలు చేయడం ప్రారంభించి, ప్రజలకు ఇచ్చిన హామీలను నిజం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం 48గంటల్లోనే అమలు చేయడం ద్వారా చరిత్ర సృష్టించిందని అన్నారు. మహిళలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ, ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం ద్వారా ఇప్పటి వరకు 87 కోట్ల 12 లక్షల మహిళలు ఉచిత ప్రయాణాలు చేసారని, దీని వల్ల 2958 కోట్ల రూపాయలు ఆదా అయినట్లు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో 1.10 కోట్ల మంది మహిళలు ఈ పథకాన్ని ఉపయోగించుకుని,35కోట్ల 55లక్షల రూపాయలు లబ్ది పొందినట్లు తెలిపారు. ఆసుపత్రుల వైద్య సౌకర్యాలపై దృష్టిపెట్టిన ప్రభుత్వం, ప్రజా ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్సల పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రైపాయలకు పెంచిందని, ఇందులో కొత్తగా 163 చికిత్సలను చేర్చినట్లు పేర్కొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో 4480 మంది పేదలు ఈ పథకం కింద ఉచిత వైద్య సేవలు పొందినట్లు తెలిపారు. మహిళల సౌలభ్యాన్ని క్రమంగా పెంపొందించేందుకు మహాలక్ష్మీ పథకం కింద వంట గ్యాస్‌ను 500 రూపాయలకు అందిస్తున్నామని, దీని వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 42 లక్షల 90వేల మంది లబ్ది పొందుతున్నారని, జోగులాంబ గద్వాల జిల్లాలో 90048 మందికి లబ్దిచేకూరిందని తెలిపారు. విద్యుత్ ఖర్జును తగ్గించేందుకు ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లకు మించకుండా వాడే విద్యుత్‌కి ఉచితంగా అందిస్తోందని, దీని ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 48 లక్షల 62 వేల కుటుంబాలు లబ్ది పొందుతున్నాయని వివరించారు.జోగులాంబ గద్వాల జిల్లాలో 2.92 లక్షల కుటుంబాలకు ఈ పథకం ద్వారా 7.76 కోట్ల రూపాయలు సబ్సిడీ అందించినట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ద్వారా బడుగు,బలహీన వర్గాలకు సొంతఇల్లు కల నెరవేర్చడంలో ప్రభు త్వం ముందంజ వేసిందని, రాష్ట్రవ్యాప్తంగా ఈ ఆర్థిక సంవత్స రంలో 4.50లక్షలఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు కూడా ప్రభుత్వం విశేష సహాయాన్ని అందిస్తోం దని అన్నారు. రుణమాఫీ కింద 2 లక్షల రూపాయల వరకూ రుణాలను మాఫీ చేసి,22.22 లక్షల మంది రైతులకు 17,869 కోట్ల రూపాయల జమ చేసినట్లు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో 45,202 మంది రైతుల ఖాతాలలో రుణమాఫీ కింద 392 కోట్ల 79 లక్షల రూపాయలు జమచేశామన్నారు. రైతులకు పంటల బీమా పథకం అందించేందుకు ప్రభుత్వం ఫసల్ బీమా యోజనలో చేరాలని నిర్ణయించినట్లు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్, విద్యావ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం తెలంగాణ విద్యా కమిషన్‌కు ఏర్పాటు చేసిందని అన్నారు, అంగన్వాడిలకు ప్రీ ప్రైమరీ స్కూళ్లుగా మార్చడం,ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్‌మోడల్ స్కూళ్లనిర్మాణంలాంటి పథకాలపై పని చేస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం చేపడుతున్న ఈ అన్ని కార్యక్రమాలు తెలంగాణ ప్రజల కోసం విస్తృత ప్రయోజనాలను అందిస్తున్నాయని, ప్రజలు దీనివల్ల లబ్ది పొందడం వలన రాష్ట్రం అభివృద్ధి బాటలో ముందుకుసాగుతోందని అన్నారు. ఈ సంద ర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథి చేతుల మీదుగా విద్యార్థులకు,ఉపాధ్యాయులకు మెమెంటోలు అందజేశారు. అంతకు ముందు స్థానిక రాజీవ్ మార్గ్ నందు స్మృతి వనంలోని అమరవీరుల స్మారక స్థూపానికి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, జిల్లాఎస్పీ శ్రీనివాస్‌రావుతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు, గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి. అలంపూర్ ఎమ్మెల్యే, విజయుడు, అదనపు కలెక్టర్లు నర్సింగరావు, శ్రీనివాసరావు, ఆర్.డి.ఓ రామ్ చందర్, ఎ.ఓ వీరభద్రప్ప, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఢిల్లీలో ప్రభుత్వ ప్రతినిధి జితేందర్‌రెడ్డి

పార్టీలకతీతంగా ప్రజా పరిపాలన

- అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

బిజినపల్లి,సెప్టెంబరు 17 ప్రభాతవార్త: పార్టీలకతీతంగా ప్రజా పరిపాలన కొనసాగుతుందని, అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే డా. కూచకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. పాలెం బాలాజీ గార్డెన్స్‌లో మంగళవారం కళ్యాణలక్ష్మి, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందిన తాను ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు పేదలకు అందేలా సేవకుడిలా పని చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి పేదల జీవితాల్లో సంతోషాన్ని చూడాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. రైతాంగానికి రైతు భరోసా 2 లక్షల రుణమాఫీ అమలుచేసి దేశ చరిత్రలోనే తెలంగాణ ప్రభుత్వం ఒక నూతన ఒకవడికి ఒనమాలు దిద్దిందని చెప్పారు. నియోజకవర్గంలోనే అత్యధికంగా బిజినపల్లి మండలంలో కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని, ఆదపలో ఉన్నవారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించామని గుర్తు చేశారు. తనతండ్రి బాటలోనే తాను నడుస్తానని ఎల్లవేళలా పేద ప్రజలకు అండగా ఉంటారని హామీ ఇచ్చారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి త్వరలోనే రేషన్ కార్డులు, పేదలకు ఇందిరమ్మఇల్లు ప్రభుత్వం భరోసా కల్పించనున్నట్లు చెప్పారు. అనంతరం లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. పాలెం గ్రామానికి దాదాపు రెండున్నర కోట్ల రూపాయలతో విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేసినందుకుగాను గ్రామస్తులు రామకృష్ణ వెంకట్‌రెడ్డి, నరసింహారెడ్డి, కిసన్ ఎమ్మెల్యేను సన్మానించారు.కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీరాములు, ఎంపిడిఓ కథలయ్య, ఏఓ నీతిరెడ్డి, ఎస్సై నాగశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిద్దె రాములు, వెంకట్‌స్వామి, మాజీ సర్పంచులు అమృత్‌రెడ్డి,గంగనమోని తిరుపతయ్య,అవంతి శంకర్, సుదర్శన్‌గౌడ్,నాయకులు కెటి తిరుపతయ్య, ముక్తార్‌పాషా,నజీర్ బంగారిపర్వతాలు,ఈశ్వర్, మేకల మాసయ్య, రవిందర్‌రెడ్డి, కదిరె రాము,పాష,హరీశ్వర్‌రెడ్డి,రామన్‌గౌడ్, తిరుపతయ్య, వెంకట స్వామి, బాలపీరు, రామచందర్, చంద్రగౌడ్, పాల్గొన్నారు.

గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు

చిన్నచింతకుంట,సెప్టెంబరు 17 ప్రభాతవార్త: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో 11 రోజుల పాటు పూజలందుకున్న గణనాథులు మంగళవారం గంగమ్మ ఒడికి చేరుకున్నాయి. మండల కేంద్రంలో బాలగంగాధర్ తిలక్, బాలగణేష్ యూత్, 9వ వార్డులోని వాల్మీకినగర్,గంగాభవాని ఆలయంలో నెలకొల్పిన గణనాథులను నిమజ్జన శోభాయాత్ర అత్యంత వైభవంగా కొనసాగింది. గణేష్ మండపాల నిర్వాహకులు అందంగా అలంకరించిన ట్రాక్టర్‌లో గణనాథులను ఉంచి పురవీధుల గుండా శోభాయాత్రలో మహిళల బొడ్డెమ్మలు, యువకుల నృత్యాలు, కోలాటాలు ఎంతగానో అలరించాయి. ఆయా గ్రామాలలో గణనాథుల నిమజ్జన శోభాయాత్రలు వైభవంగా కొనసాగాయి.

పాఠశాల విద్యార్థి మృతి

డిఈఓతో మాట్లాడుతున్న శివ నాయక్

వనపర్తి టౌన్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: వనపర్తిలో ఒక ప్రైవేట్ సెంథామస్ పాఠశాలలో తాటి కొండ గ్రామానికి చెందిన వీరన్న కుమారుడు విద్యార్థి విశాల్ మరణం పై వనపర్తి నియోజకవర్గం బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ స్పందించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద

విశ్వకర్మకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

అమరచింత సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో ఆర్థికంగా రాజకీయంగా వెనుకబాటుకు గురవుతున్న విశ్వకర్మ కారులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని విరాట్ విశ్వకర్మ అమరచింత మండల అధ్యక్షులు గోపాల చారి, కమ్మరి చంద్రశేఖర ఆచారి డిమాండ్ చేశారు. మంగళవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని విరాట్ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్, శ్రీకాంత్ ఆచారి చేసిన త్యాగా ఫలితమే తెలంగాణ రాష్ట్ర విజయమని వారన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వ కర్మకారుల వృత్తికి ఆదరణ తగ్గిందని విశ్వకర్మ వృత్తిపై ఆధారపడిన కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్మరి ఈశ్వరయ్య, దాసరిపల్లి బ్రహ్మం,వడ్ల బ్రహ్మం నాగరాజు, కమ్మరి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు ఇన్సూరెన్స్ ఇవ్వాలి

మాట్లాడుతున్న ఐఎఫ్‌టియు జిల్లా కోశాధికారి రాజు

అమరచింత సెప్టెంబర్17 ప్రభాతవార్త: భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారానే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఐఎఫ్‌టియు జిల్లా కోశాధికారి సి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం అమరచింత మండలంలోని నంది మల్ల గ్రామంలో భవన నిర్మాణ కార్మికులతో ఆయన మాట్లాడుతూ ,భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన ఇన్సూరెన్స్ సౌకర్యం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడానికి కుట్ర పన్నుతున్నారని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి లేబర్ బోర్డు కార్యాలయం నుండి కార్మికులకు సంక్షేమ పథకాలు ఇవ్వాలని ఆయన కోరారు. భవన నిర్మాణ కార్మిక సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 18న జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహిస్తున్నామని అలాగే ఈ నెల 23న హైదరాబాదు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు దగ్గర జరిగే ధర్నాకు భవన నిర్మాణ కార్మికులు వేలాదిగా తరలిరవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మురళి, అంజి, నాగరాజ్, కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ అధికార ప్రతినిధికి ఘన స్వాగతం

ఇటిక్యాల సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా, గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసేందుకు ముఖ్య అతిథిగాప్రభుత్వం ఢిల్లీలో అధికార ప్రతినిధి మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి ని నియమించింది. అందులో భాగంగా హైదరాబాద్ నుండి గద్వాల కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసేందుకు ఆయన వెళుతుండగా కాంగ్రెస్ నాయకులు మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో ఢిల్లీ అధికార ప్రతినిధి మాజీ ఎంపీ జితేందర్ రెడ్డిని అల్లంపూర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి మాజీ సర్పంచు జోగులరవి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్, పెద్ద లక్ష్మన్న, ఆంజనేయులు, ఆయనకు ఘనంగా స్వాగతం పలికి శాలువా పూలమాలతో సత్కరించారు.

మాజీ ఎంపీటీసీ తిమ్మప్పకు ఘన నివాళి

గద్వాల, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త: గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని నెట్టెం పాడు గ్రామ మాజీ ఎంపీటీసీ తిమ్మప్ప అనారోగ్యంతో బాధప డుతూ మరణించారు. ఈ విష యం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆమె పార్థివ దేహానికి పూల మాలవేసి నివాళులర్పించిన, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఎమ్మెల్యే వెంట నాయకులు ఆలయం కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రా మిరెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, భీమ్ రెడ్డి, కురుమన్న, బషీర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ ఉపాధ్యక్షుడికి ఘన సన్మానం

చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

కల్వకుర్తి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: కల్వకుర్తి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ ఉపాధ్యక్షులుగా ఎంపిక కావడంతో కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో కప్పి ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో బృంగి ఆనంద్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, విజయ్ కుమార్‌రెడ్డి, మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, సంజీవ్‌యాదవ్, ఏజాస్, బాలునాయక్ భాస్కర్‌రెడ్డి, అలీ, ఆంజనేయులు, సంతుయాదవ్ తదితరులు ఉన్నారు.

పీఆర్‌టీయూ టీఎస్ మండల కమిటీ ఎన్నిక

వెల్దండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: వెల్దండ మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవన్‌లో పీఆర్‌టీయూ టీఎస్ మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎమిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గోరటి స్వామి, అసోసియేట్ అధ్యక్షులు కే.జ్ఞానేశ్వర్, మహిళా ఉపాధ్యక్షురాలుగా పావని, కార్యదర్శిగా శ్రీనాథ్‌లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీని జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల సురేందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు వెంకట్‌రెడ్డిలు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవీందర్, శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి

వెల్దండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: వెల్దండ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామాల్లో విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వబ్రాహ్మణులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ బ్రహ్మగిరి దేవాలయంలో విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని విశ్వబ్రాహ్మణులు విశ్వకర్మకు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణులు మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహిస్తారని, ఢిల్లీలో భారత ప్రధాని మోడీ పాల్గొనం ఎంతో సంతోషకరమన్నారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణులు కృష్ణయ్యచారి, గెల్వలాచారి, వెంకటాచారి, జంగాచారి, శ్రీనివాసాచారి, రమేష్‌చారి, రామాచారి, జగన్‌చారి, పద్మమ్మ, పెద్దాపూర్ గ్రామంలో రవీంద్రాచారి, అంజయ్యచారి, అంజనాచారి, మాధవాచారి, సత్యనారాయణచారి, కృష్ణమాచారి, ప్రసాదాచారి, గోవిందమ్మ, మేఘనలు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం

కల్వకుర్తి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: రాష్ట్ర రాజధాని సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహ ఏర్పాటును నిరసిస్తూ బీఆర్‌ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అధ్యక్షతన కల్వకుర్తి పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్‌ఎస్‌నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్ర నాయకుల మెప్పు కోసమే సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారని, తెలంగాణ ఖ్యాతిని అబాసుపాలు చేసేలా విగ్రహ ఏర్పాటు చేశారని ఆయన దుయ్యబట్టారు. కార్యక్రమంలో నాయకులు విజయ్‌గౌడ్, సూర్యప్రకాష్‌రావు, జనార్ధన్‌రెడ్డి, జంగయ్య, మనోహర్‌రెడ్డి, తిరుపతియాదవ్, రామునాయక్, సురేష్‌గౌడ్, డొక్క లింగం, కిశోర్, దారమోని గణేష్, ముత్యాల రమేష్, పర్వతాలుయాదవ్, మసూద్ తదితరులు ఉన్నారు.

మొక్కుబడిగా సాగిన ప్రజాపాలన దినోత్సవం

◆ మాజీ ప్రజాప్రతినిధుల కనుసన్నల్లో పనిచేస్తున్న స్వయం ప్రతిపత్తి లేని గ్రామ ప్రత్యేక అధికారులు

తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ సునిత

ఎంఆర్‌సి వద్ద విరిగి పడి ఉన్న చెట్టు

ఉప్పునుంతల,సెప్టెంబరు 17 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ఏర్పాటు చేసిన ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజైన మంగళవారం ప్రజాపాలన జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఉప్పునుంతల మండలంలో అధికారుల అలసత్వంతో మాజీ ప్రతినిధుల ప్రమేయం లేకుండా స్వయం ప్రతిపత్తితో పని చేయకుండా మొక్కుబడిగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. సరైన సమాచారం లేకపోవడంతో చాలావరకు ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమానికి అధికారులు, ప్రజలు అధికంగా గైర్హాజరయ్యారు. మండల కేంద్రమైన ఉప్పునుంతలలో తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ సునిత, ఎంపిడిఓ, ఎమ్మార్సీ, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఎంపిడిఓ మోహన్‌లాల్, సింగిల్‌విండో కార్యాలయం వద్ద డిసిసిబి డైరెక్టర్,సింగిల్‌విండో ఛైర్మన్ సత్తుభూపాల్‌రావు, వైద్యశాల వద్ద వైద్యాధికారి డా. బిక్కులాల్, మండల వ్యవసాయ కార్యాలయం వద్ద ఎఒ రమేష్, విద్యుత్ వ్యవసాయ కార్యాలయం వద్ద ఏఒ రమేష్, విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఎఇ అమర్ సింగ్, ఐకెపి కార్యాలయం వద్ద ఎపిఎం సైదులు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులతో పాటు ఈజిఎస్ ఎపిఒ సుదర్శన్‌గౌడ్, మాజీ జడ్పీటిసి అనంత ప్రతాప్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, సింగిల్ విండో కార్యాలయం సిఇఒ రవిందర్‌రావు, ఫార్మసిస్టు కుమారచారి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పర్తి జగన్మోహన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శేఖర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, అన్ని ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

పత్తాలేని మండల ప్రత్యేక అధికారి.. ప్రజాపాలన జెండా విష్కరణ కార్యక్రమం నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించాల్సి ఉంది. మండల ప్రత్యేక అధికారిచే మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించాల్సి ఉండగా మండల ప్రత్యేక అధికారి హాజరు కాకపోవడంతో ఎంపిడిఓ మోహన్‌లాల్ జెండా ఆవిష్కరించారు. అధికారుల సాక్షిగా కనిపించని పారిశుద్ధ్యం ప్రభుత్వ కార్యాలయాల వద్ద పారిశుద్ధ్యం లోపించింది. ప్రజాపాలన జెండావిష్కరణ కార్యక్రమానికి హాజరైన అధికారుల సాక్షిగా ఎమ్మార్సీ వద్ద గతకొన్ని నెలల నుంచి చెట్టు ఒరిగి కిందపడి ఉన్న తొలగించకపోవడంతో జెండా విష్కరణ కార్యక్రమానికి హాజరైన అధికారులు అవాక్కయ్యారు. మండల స్థాయిలో ప్రభుత్వ కార్యాలయం వద్ద పారిశుద్ధ్యం లోపిస్తే గ్రామస్థాయిలో ఏ విధంగా పారిశుద్ధ్యం కార్యక్రమం జరుగుతుందో క్లుప్తంగా అర్థమవుతుంది. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు స్పందించి తమ తమ కార్యాలయాల వద్ద పారిశుద్ధ్య పనులు చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

జాతీయ సమైక్యతకు పాటుపడాలి

పియు రిజిస్ట్రార్ డా. మధుసూదన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు 17 ప్రభాతవార్త : భారత దేశం బిన్నత్వంలో ఏకత్వం ప్రతీక అని, జాతీయ సమైక్యతకు అందరూ పాటు పడాలని పాలమూరు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ జి. మధుసూదన్‌రెడ్డి అన్నారు. పాలమూరు యూనివర్సిటీలో పరిపాలన భవనం ఎదుట ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి హాజరై, జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలోప్రిన్సిపల్స్ డా.నూర్జహాన్, డా.బషీర్ అహ్మద్, పరీక్షల నియంత్రణ అధికారి డా. రాజ్‌కుమార్,వివిధ డిపార్టుమెంట్‌ల విభాగాధిపతులుడా.కుమారస్వామి, డా. ప్రభాకర్‌రెడ్డి,అసిస్టెంట్ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు సూపరింటెండెంట్ రవిందర్,ఒప్పంద అధ్యాపక సంఘం నాయ కులు డా.అర్జున్‌కుమార్, డా.రవికుమార్, సుదర్శన్‌రెడ్డి, అధ్యా పకులు డా. వెంకట రాఘవేంద్ర, డా.వేణు,గాలెన్న,రామ్మోహన్, జ్ఞానేశ్వర్,డా.అరుంధతి,నాన్‌టీచింగ్ సంఘం ప్రతినిధులు రామ్మోహన్, కిరణ్, సూర్య, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం

మాజీ జడ్పీటిసి అనంత ప్రతాప్‌రెడ్డి

మొక్కలు నాటి నీరు పోస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

ఉప్పునుంతల,సెప్టెంబరు 17 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని మాజీ జడ్పీటిసి అనంత ప్రతాప్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల రైతు వేదిక ముందు మొక్కలు నాటి నీరు పోశారు. జిల్లా కలెక్టర్, స్వచ్ఛభారత్ మిషన్ (గ్రామీణ) నాగర్‌కర్నూల్ వారి ఆదేశాల మేరకు మండలంలో వచ్చేనెల గాంధీ జయంతి వరకు మండలంలో విజయవంతంగా కొనసాగించాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి అనంత ప్రతాప్‌రెడ్డితో పాటు ఎంపిడిఓ మోహన్‌లాల్, వైద్యాధికారి డా. బిక్కులాల్, ఈజిఎస్ ఎపిఒ సుదర్శన్‌గౌడ్, వ్యవసాయ అధికారి రమేష్, ఫార్మసిస్టు కుమారచారి,పంచాయతీ కార్యదర్శివెంకటేష్, టెక్నికల్ అసిస్టెంట్ కుర్మారెడ్డి, సుఖజీవన్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య, మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టఅనంతరెడ్డి,తిప్పర్తి జగన్మోహన్‌రెడ్డి,శేఖర్‌గౌడ్ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

గోపన్నపల్లిలో రేషన్‌షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే

గోపన్నపల్లిలో రేషన్‌షాపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

భూత్పూర్,సెప్టెంబర్17,ప్రభాతవార్త : భూత్పూర్ మండలంలోని గోపన్నపల్లి గ్రామంలో కె పరమేశ్వరి నిర్వహించే రేషన్‌షాపును దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) మంగళవారం ప్రారంభించారు.అనంతరం మండలానికి చెందిన పలువురు లబ్దిదారులకు కల్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు రేషన్‌షాపులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. సమాజంలోని అన్నివర్గాల అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజు, ఎంపిడీఓ ప్రభాకర్‌చారితో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్ గౌడ్,మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌గౌడ్,మాజీ అధ్యక్షుడు నర్సింహ్మాండ్డితో పాటునాయకులుహరియా నాయక్,కిష్టయ్య పాల్గొన్నారు.

సెక్రటరియేట్ ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తాం

తెలుగు తల్లికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

కొత్తకోట సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : సెక్రటరియేట్ ముందు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసి స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ సమాజాన్ని అవమానపరిచారని బిఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే తమ ప్రభుత్వం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని రాచ మర్యాదలతో గాంధీ భవన్ కు తరలించి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని మాజీ జడ్పి వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షులు వామన్ గౌడ్ ,మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుభేషిని విశ్వేశ్వర్,మాజీ ఎంపిపి గుంత మౌనిక మల్లేష్, మాజీ సీడిసి చైర్మన్ బీసం చెన్నకేశవ రెడ్డి లు అన్నారు. బిఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశం మేరకు.. .మంగళవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని పాత జూనియర్ కళాశాల ముందు ఏర్పాటు చేసి తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకంచేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధికారప్రతినిధిగాడిల ప్రశాంత్,పట్టణ అధ్యక్షులు బాబు రెడ్డి, మున్సిపల్‌కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు, పామాపురం సింగిల్ విండో చైర్మన్,కొత్తకోట సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు,మాజీ మార్కెట్‌వైస్ చైర్మన్, మాజీమార్కెట్ డైరెక్టర్లు,మాజీ కురుమూర్తి దేవస్థానం డైరెక్టర్లు, వివిధహోదాలోఉన్న బీఆర్‌ఎస్ శ్రేణులు,మైనార్టీలు పాల్గొన్నారు.

సోషల్ వెల్ఫేర్ పాఠశాల తనిఖీ

-నాబార్డ్ ద్వారా రూ.1కోటి మంజూరు -జోనల్ అధికారి నిర్మల

మాట్లాడుతున్న జోనల్ అధికారి నిర్మల

వెల్దండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: వెల్దండ మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో 622 విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. పాఠశాలలో కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గతంలో ప్రతిపాదనలు పంపగా... రూ.1కోటి నిధులు నాబార్డ్ ద్వారా మంజూరైనట్లు జోనల్ అధికారి నిర్మల తెలిపారు. మంగళవారం జోనల్ అధికారి నిర్మల సోషల్ వెల్ఫేర్ పాఠశాలను ప్రిన్సిపాల్ స్వర్ణ రత్నంతో కలిసి తనిఖీ చేసి మాట్లాడారు. మంజూరైన నిధులతో పాఠశాలలో గదులు, మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు ఇతర అవసరాలకు వినియోగించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి చదువులో ఉన్నతంగా రాణించే విధంగా కృషి చేయాలన్నారు. పాఠశాలలో రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయ బృందానికి పలు సలహాలు, సూచనలు చేశారు.

ప్రిన్సిపాల్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మోడల్ స్కూల్ నూతన ప్రిన్సిపాల్‌గా టి నరేష్

పెబ్బేరు సెప్టెంబర్17 ప్రభాతవార్త: పెబ్బేర్ పట్టణంలోని మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ నూతన ప్రిన్సిపాల్ గా టి నరేష్ కొత్తకోట నుంచి బదిలీపై వచ్చారు. ఈ స్కూల్లో పనిచేస్తున్న స్టాపు 20 మంది బదిలీపై వెళ్లారు. ఇదే స్కూల్ కు కొత్తగా 19 మంది వచ్చారని వారు తెలియజేశారు. వచ్చిన మొదటి రోజు ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా బాధ్యతలు తీసుకొని జెండా ఎగరవేయడం జరిగింది. అండర్ 14 క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కొత్తగా వచ్చిన ప్రిన్సిపాల్ సిబ్బంది శాలువా పూలదండతో సన్మానం చేశారు.

శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి జయంతి వేడుకలు

ఉప్పునుంతల,సెప్టెంబరు 17 ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉప్పునుంతల శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణులు ఉప్పునుంతల, కృష్ణ మాచారి, ఉప్పునుంతల వెంకటాచారి, అప్పోజు రవికుమార్, ఉప్పునుంతలరవి,అప్పోజుపద్మ,భార్గవి పాల్గొన్నారు.

క్రీడా పోటీలకు ఎంపిక...

వెల్దండ, సెప్టెంబర్17 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ఇటీవల నిర్వహించిన ఎస్‌జీఎఫ్ క్రీడా ఎంపిక పోటీల్లో వాలీబాల్ అండర్-14లో 6 మంది విద్యార్థినులు,వాలీబాల్ అండర్-17లో 5 మంది విద్యార్థినులు, కబడ్డీ అండర్-14లో 2 మంది విద్యార్థినులు, కబడ్డీ అండర్-17లో 3 మంది విద్యార్థినులు, ఖోఖో అండర్-14లో 3 మంది విద్యార్థినులు, ఖోఖో అండర్-17లో 6 మంది విద్యార్థినులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ స్వర్ణరత్నం తెలిపారు. క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థినులను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. కార్యక్రమంలో పీడీ వనజ, పీఈటీ మంజులలు ఉన్నారు.

నూతన తహసీల్దార్ కార్తీక్‌కుమార్‌కు ఘన సన్మానం

వెల్దండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన కార్తీక్‌కుమార్‌ను తహసీల్దార్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీటీ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్వత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఎర్ర శ్రీను ముదిరాజ్, పుల్లయ్య, రమేష్, ప్రసాద్, రాములు, పత్యానాయక్, బక్య నాయక్ తదితరులు ఉన్నారు.

శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించాలి

వీపనగండ్ల సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించేందుకు కృషి చేయాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జితేందర్ గౌడ్ అన్నారు.మండల కేంద్రంలో జన విజ్ఞాన వేదిక మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ మూఢనమ్మాకాల నిర్మూలన కోసం చట్టం చేయాలని శీత పానీయాలను నిరోధించాలని సహజ సిద్ధమైన పానీయాలను సేవించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలన్నారు. అందరికీ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా మధుగాని రవి, లెక్చరర్ కార్యదర్శిగా శివకృష్ణ ఆర్.ఎం.పి ఉపాధ్యక్షుడు డి నాగేష్, ఎం శేఖర్,సహకార దర్శిగా నరసింహ,వెంకటేష్ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం

మక్తల్ టౌన్,సెప్టెంబరు 17 ప్రభాతవార్త : బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాజీవ్‌గాంధీ విగ్రహానికి వ్యతిరేకంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నివాసంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. క్షీరాభిషేకం చ

ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

కల్వకుర్తి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కల్వకుర్తి పట్టణంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా జాతీయ నాయకులు మహాత్మాగాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుందన్నారు. అనంతరం పట్టణంలోని బ్రహ్మంగారి దేవాలయంలో నిర్వహించిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాలతో కప్పి ఘనంగాసన్మానించారు. విశ్వకర్మల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించేందుకు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం... కల్వకుర్తి పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో మంగళవారం సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పార్టీ కార్యాలయలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదే విధంగా ప్రపంచ నాయకులు మన ప్రియతమ ప్రధాని మోడీ జన్మదిన సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు సర్ధార్ వల్లభాయి పటేల్ నాయకత్వంలో స్వాతంత్రం సిద్ధించిందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దుర్గప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేందర్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యకృష్ణగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖర్‌రెడ్డి, పార్టీ బీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రవిగౌడ్, పట్టణ అధ్యక్షులు బోడ నరసింహ, సీనియర్ నాయకులు బండెల రామచంద్రారెడ్డి, నాయకులు వివేకానంద, శ్రీధర్, గంగాధర్, రమేష్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

పురపాలక దినోత్సవంలో: మున్సిపాలిటి కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆదేశానుసారం మున్సిపాలిటిలో ఉదయం 10 గంటలకు మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షాహేద్, కమిషనర్ షేక్ మహమ్మద్, కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు, అసిస్టెంట్ ఇంజనీయర్, సీనియర్ అకౌంటెంట్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

పీఎసీఎస్ పరిధిలో: కల్వకుర్తి పట్టణంలోని పీఎసీఎస్ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం పీఎసీఎస్ అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో జెండా విష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్యాం సుందర్, డైరెక్టర్లు రామునాయక్, కృష్ణగౌడ్, వెంకటయ్య, ఫరీదా, రాజావర్ధన్‌రెడ్డి, సీఈఓ వెంకట్‌రెడ్డి, రైతులురాంరెడ్డి, సిబ్బందినాగమణి, రమాదేవి, తిరుపతయ్య, జంగయ్య, సాయి, అమీర్‌ఖాన్, రాజు ఉన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఆవరణలో: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం కల్వకుర్తి పట్టణంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ బి.ఆనంద్ అధ్యక్షతన ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా విష్కరణ చేశారు. అంతకు ముందు గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాసులు, విజయలక్ష్మి, అటెండర్‌రవికాంత్, సిబ్బంది అజ్జు, సిరియాల్ ఉన్నారు.

కృష్ణ,సెప్టెంబరు17 ప్రభాతవార్త: ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం టై రోడ్డు చౌరస్తా దగ్గర రాహుల్‌గాంధి పాదయాత్ర సమయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ చరిత్రను భావి తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కొత్తకోటలో మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కొత్తకోటలో అన్ని వివిధ శాఖాల కార్యాలయాలలో అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిజాం నవాబుకు, ఖాసీం రాజ్వీకి, రజాకార్ల చేతులలో భూ సంస్కరణలు, దోపిడికి వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ రైతంగా పోరాటం తో అణచివేతలపై బలైన తెలంగాణ పోరాట యోధులు ఆయుధాలు చేతబట్టి రజాకార్లకు నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడి వారు జరిపినందన నవాబు తోక ముడిచి 1948, సెప్టెంబర్ 17 నిజాం నవాబ్ తన సంస్థానం బేసరత్తుగా వీలినం చేసినందున నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం గా నిర్వహించడం జరిగిందని తెలియజేశారు.

ఆత్మకూర్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించేటువంటి ప్రజాపరిపాలన దినోత్సవాన్ని మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో మంగళవారం రోజు ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీ దేవికుమార్ యాదవ్ జాతీయ జెండాను ఎగరవేసి ప్రజాపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ అమరవీరుల కొన్ని వారు అర్పిస్తూ ప్రజాపరిపాలన దినోత్సవాన్ని జరుపుకోవాలని ఆదేశాలు జారి చేయడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పరిపాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని ఎందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించి ప్రజా సమస్యలపరిష్కారం కోసంఅధికారులకు ప్రజాప్రతినిధులకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు రామకృష్ణ, తపస్సు బేగం, అశ్వినికుమార్, మహేశ్వరి, గడ్డమీద శ్రీనివాసులు ముది రాజు, తదితరులతోపాటుగాకోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ఇటిక్యాల సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు గ్రామపంచాయితీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా మంగళవారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల పదవ బెటాలియన్‌లో అడిషనల్ కమాండెంట్ సుబ్రహ్మణ్యం జాతీయ జెండాను ఎగురవేశారు. అల్లంపూర్ చౌరస్తాలో మార్కెట్ యార్డు చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ కుమార్, డైరెక్టర్లు కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ నరేందర్, ఎర్రవల్లి మండల తాహసిల్దార్ కార్యాలయంలో ఇంచార్జి తాహసిల్దార్ ధరణిషా, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మహమ్మద్ అజార్ మోహియుద్దీన్ వ్యవసాయ కార్యాలయంలో ఏవో రవికుమార్ మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం కురుమన్న, జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిధిలోని గ్రామ పంచాయితీలలో పంచాయితీ కార్యదర్శుల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. కానీ విద్యాశాఖకు ప్రభుత్వం జెండాను ఎగురవేసేందుకు ఆదేశాలు ఇవ్వకపోగా ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేయలేదు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బీమ్‌సేన్ రావు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు జోగుల రవి, వెంకటేశ్ యాదవ్, తదితరులు ఉన్నారు.

గద్వాల, సెప్టెంబర్17, ప్రభాతవార్త: గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్. మహాత్మా గాంధీజీ, భారతమాత చిత్ర పటాలకు పూలు వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఏ ప్రభుత్వం సెప్టెంబర్ 17న అధికారికంగా విమోచన దినోత్సవం జరపలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ధైర్యంగా సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవంగా మరి చారని అధికారికంగా ఈకార్యక్రమాలు జరగడం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ కార్యకమ్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, జి.వేణుగోపాల్, జంబు రామన్గౌడ్, మాజీఎంపిపిసుదర్శన్‌రెడ్డి గద్వాల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ ,సెప్టెంబరు 17 ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళ వారం ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా డిసిసి అధ్య క్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్ కుమార్‌గౌడ్, వైస్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్, మూర్కెట్ కమిటి ఛైర్మన్ బెక్కరి అనిత, వైస్ ఛైర్మన్ విజయ్‌కుమార్, సీనియర్ నాయకులు చంద్రకుమార్‌గౌడ్, ఎన్‌పి వెంకటేష్, డిసిసి మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్, నాయకులు సిరాజ్ ఖాద్రి, మధుసూదన్‌రెడ్డి, అజ్మత్ అలీ పాల్గొన్నారు.

వెల్దండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి గిరి, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కురుమూర్తి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి, ఏకలవ్య, మోడల్ పాఠశాల, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కార్తీక్‌కుమార్, మహిళా సంఘం భవన్‌లో ఏపీఎం రాములునాయక్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, నాయకులువిజయేందర్‌రెడ్డి, నక్కరకంటి శ్రీనివాసులు, కిష్టాలు, ముదిగొండ రమేష్ తదితరులు ఉన్నారు.

భూత్పూర్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త: తెలంగాణ స్వాతంత్ర్య దినం సందర్భంగా మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఆయా పార్టీలు, అధికారులు భూత్పూర్‌లో ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యాలయాల ముందు అధికారులు జాతీయ జెండాలనెగుర వేసి జాతీయ గీతాలనాలపించారు. మున్సిపాలిటీ కార్యాలయం వద్ద చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించగా, కమిషనర్ సురేందర్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శ్రీనివాస్‌రెడ్డితో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, మేకల సత్యనారాయణ, పులగుర్ల మల్లేష్, గడ్డంయాదయ్య, గడ్డం రాములు తదితరులు పాల్గొన్నారు. మున్సిపాలిటీ వద్ద స్వచ్ఛతా, పరిశుభ్రత పట్ల అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. సింగిల్ విండో కార్యాలయ ఆవరణలో విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, సీఈఓ రత్నయ్య పాల్గొన్నారు. తహశీల్ కార్యాలయం వద్ద తహశీల్దార్ రాజు జాతీయ జెండాను ఎగురువేశారు. జాతీయ జెండా ఆవిష్కరణకు తమకు ఆహ్వానం లేదని, హడాహుడి గా, గుట్టుచప్పుడు కాకుండా జాతీయ జెండాను ఎగురవేశారని, మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ తూము శ్రీనివాస్‌రెడ్డితో పాటు నాయకులు సత్తూర్ నారాయణ గౌడ్, మేకల సత్యనారాయణ, గడ్డం రాములు, గడ్డంయాదయ్య ఎమ్మార్వోరాజుతో వాగ్వాదానికి దిగారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద స్పెషలాఫీసర్ వేణు గోపాల్ జాతీయ జెండాను ఆవిష్కరించగా, ఎంపీడీఓ ప్రభాకర్‌చారి, తహశీల్దార్ రాజు, మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రధానకార్యదర్శి లిక్కివిజయ్‌గౌడ్, బోరింగ్ నర్సింహులు, గోవర్ధన్‌గౌడ్, జాకీర్‌తో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, మేకల సత్యనారాయణ, పులగుర్ల మల్లేష్, రాచూరి చంద్రమౌళి, సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, గడ్డం యాదయ్య, గడ్డం ఎల్లప్ప, ఖలీల్‌పాష తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంపై జాతీయ జెండా కర్రకు పాత జెండా కాగితాలే ఉండడంతో పలువురు ఆగ్రహంవ్యక్తం చేశారు. ఎందరో తెలంగాణ విముక్తి కోసం అమరులయ్యారని, సెప్టెంబర్ 17న నైజాం నిరంకుశపాలన నుంచి తెలంగాణ విముక్తి పొంది, తెలంగాణ ప్రజలు అసలైన స్వాతంత్ర్యాన్ని ఈ రోజునే జరుపుతా రని, ఇలాంటి స్వాతంత్ర్యం రోజును హడాహుడిగా జరపడం సరికాదని పలువురు అధికారులనునిలదీశారు. మొత్తంమీద మంగళవారం తెలంగాణ స్వాతంత్ర్యం రోజున అధికారులు తెలంగాణ ప్రజాపాలనదినోత్సవాన్ని జాతీయజెండావిష్కరణలతోను, జాతీయ గీతాలాపనలతో ఘనంగా నిర్వహిం చారని చెప్పాలి.

తెలుగుతల్లి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

కళా ప్రదర్శనలో విద్యార్థులు

లింగాల, సెప్టెంబరు17ప్రభాతవార్త: తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం లింగాల మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. మహిళా సమాఖ్య కార్యాలయంలో ఎపిఎం బాలస్వామి, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పాండు, గిరిజన బాలుర వసతి గృహంలో వార్డెన్ బాలస్వామి, ఎంపిడిఓ కార్యాలయంలో డిపిఓరామ్మోహన్‌రావు జాతీయపతాకాన్ని ఎగుర వేశారు. అంతకు ముందు ప్రముఖుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఆంజనేయులు, డిప్యూటి తహసిల్దార్ పట్టాభి సీతారాం నాయక్, అనిల్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాలానగర్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త: ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బాలానగర్ మండలంలో ఘనంగా జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో తహసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, పోలీస్ స్టేషన్ ఎస్సై తిరుపాజి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారిణి, ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో ఎంపిడిఓ, గ్రంథాలయం, వెలుగు, ఉపాధి హామీ తదితర ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండానుఎగురవేశారు. అలాగే బాలానగర్ మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ పంచాయతీల కార్యాలయాలపై జాతీయ జెండా ఎగురవేసి ప్రజాపాలన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, వివిధపార్టీలనాయకులు పాల్గొన్నారు.

మక్తల్ టౌన్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త: ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే స్వపరిపాలన కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్యనాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అమరచింత సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని ప్రజా పరిపాలన వేడుకలు సందర్భంగా అమరచింత మున్సిపల్ కార్యాలయం లో జాతీయ జెండాను మున్సిపల్ చైర్పర్సన్ మంగమ్మ, నాగభూషణం గౌడ్, ఆవిష్కరించారు. అలాగే అమరచింత మండల తహశీల్దార్ కార్యాలయంలో బి రమేష్ రెడ్డి, వ్యవసాయ కార్యాలయం లో ఏఓ అరవింద్, తో పాటు అన్ని ప్రభుత్వ పాఠశాల, ప్రైవేట్ పాఠశాల ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం తెలంగాణ సాయుధ పోరాటంలో జమిందారులకు వ్యతిరేకంగా పోరాడిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జి ఎస్ గోపి, మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్, తహశీల్దార్ కార్యాలయం ఆర్ఐగోపాల్, వెంకటయ్య, అలాగే ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలోఅధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బిజినపల్లి, సెప్టెంబరు17 ప్రభాతవార్త: తెలంగాణ ప్రాంతానికి నిరంకుశ పాలన నుంచి విముక్తి లభించిన సెప్టెంబర్ 17ను ప్రభుత్వం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం నిర్వహిస్తుందని తహసిల్దార్ శ్రీరాములు అన్నారు. జాతీయ పతాకాలను ఎగురవేసి వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. తహసిల్దార్ శ్రీరాములు, ఎంపిడిఓ కథలప్ప, పంచాయతీరాజ్ ఎ.రెడ్డప్ప, వ్యవసాయ అధికారి నీతిరెడ్డి, ఎంఈఓ భాస్కర్‌రెడ్డి, ఎస్సై నాగశేఖర్‌రెడ్డి, పశు వైద్యాధికారి డా. జీవిత, పోస్టాఫీస్ ఎస్పీఎంఈశ్వర్, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. పాలెం వ్యవసాయ పరిశోధన కేంద్రంలో సహాయ సంచాలకులు డా.టి. మల్లారెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డా.ప్రభాకర్‌రెడ్డి వ్యవసాయ కళాశాల పైడీన్ డాక్టర్‌పుష్పలత, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. డిప్యూటి తహసిల్దార్ రవికుమార్, ఐకెపి ఎపిఎం రజిత, మాజీసర్పంచ్ రాజేందర్‌గౌడ్, ప్రజలు పాల్గొన్నారు.

చిన్నచింతకుంట, సెప్టెంబరు 17 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవం నిర్వహించాలని ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ఆయా గ్రామాల్లోని గ్రామ సచివాలయంలో జాతీయ జెండాలను ఎగురవేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కృష్ణయ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ సుధాకర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ, స్థానిక ఎపోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తదితర ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు, అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగంలో నూతన పరికరాల ఉపయోగం పెరగాలి

◆ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

పెబ్బేరు సెప్టెంబర్17 ప్రభాతవార్త: పెబ్బేరు పట్టణ కేంద్రంలో శ్రీచిలుకూరి బాలాజీ అగ్రో ఇండస్ట్రీస్ పేరుతో హార్వెస్టర్ యంత్రాల షోరూంను ప్రారంభించడం జరిగింది. యాజమాన్యం ఆహ్వానం మేరకు పాల్గొన్న డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు షోరూం సందర్శించి నూతన పరికరాల గురించి యజమాన్యంతో తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నూతన పోకడలను అనుసరించి మెరుగైన లాభాలను రైతులు అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా యజమాన్యానికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకల వెంకట్ రాములు యాదవ్, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, మాజీ పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌనిబుచ్చారెడ్డి, శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్, మాజీ సర్పంచులు నరేందర్ సుగూరు రాజశేఖర్‌గౌడ్, కృపాకర్ రెడ్డి ,వెంకట్ రెడ్డి, గుర్రంగడ్డ రాజురెడ్డి, భరత్ కుమార్ ,మదిలేటి గోవిందు అనిల్ పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మల అభివృద్ధికి ఎల్లప్పుడు సహకారం ఉంటుంది

-ఎంపీ డాక్టర్ మల్లురవి, ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్17 ప్రభాతవార్త: విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి కోసం ఎల్లప్పుడు అండగా ఉంటామని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో స్థానిక శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో మంగళవారం ఘనంగా విరాట్ విశ్వకర్మజయంతిని విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ అభ్యున్నతికి తమ వంతు సహకారం అందిస్తామని, అదే విధంగా ఆలయ అభివృద్ధికి తోడ్పడుతామని హామీ ఇచ్చారు. పంచవృత్తి దారులకు ఎల్లప్పుడు అండగా ఉంటామని వారన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని వృత్తిదారులకు అండగా నిలుస్తామన్నారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఎంపీ, ఎమ్మెల్యేను విశ్వబ్రాహ్మణులు, ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లలిత విజయభాస్కర్, ఆలయ కమిటీ అధ్యక్షులు పాండుచారి, స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండోజు ప్రతాప్‌చారి, గోపిచారి, కొండోజు రవీంద్రచారి, అశోక్‌చారి, వేణుచారి, విష్ణువర్ధన్ చారి తదితరులు ఉన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో జెండావిష్కరణ

జడ్చర్ల, సెప్టెంబరు17 ప్రభాతవార్త: ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జడ్చర్లలోనే ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను అధికారులు ఆవిష్కరించారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ సొంటి రాజయ్య ఆధ్వర్యంలో పురపాలక సంఘ కార్యాలయంలో ఇంఛార్జి ఛైర్‌పర్సన్ పాలాది సారిక జాతీయ జెండా ఆవిష్కరించారు. అంతకు ముందు జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధ

సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా విలీన దినోత్సవ వేడుకలు

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ కార్యదర్శి ఆంజినేయులు

గద్వాల సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : నిజాంకి వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని హిందూ, ముస్లింలు కలసి నిర్వహించారని,సిపిఐ బిఆర్ఎస్ నాయకులు ఆంజినేయులు, వెంకట్రా ములు, అతీక్ఉర్ రహమాన్‌లు అన్నారు. మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపె సందర్భంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా కార్యాలయం గద్వాలలో గోపాల్ రావు అధ్యక్షతన సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి. ఆంజనేయులు, నడిగడ్డ ఉద్యమ నాయకులు నాగర్ దొడ్డి వెంకటములు అతికూర్ రహిమాన్ ,రైతంగా సమితి నాయకులు గోపాల్ యాదవ్ ,లెక్షరర్ పరేష్ బాబు తదితరులు పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు రెండు నిమిషాలు నివాళులర్పించారు. ఈ సంర్భంగా నైజాం నవాబును రిమి కొట్టిన కమ్యూనిస్టులను, సాయుధ రైతాంగ ప్రజా పోరాటాలను కనుమరుగు చేయాలనుకోవడం ఎవ్వరి తరం కాదు అన్నారు. కమ్యూనిస్టులు చేసిన వీరోచిత పోరాటాల వల్లనే నరహంతక నైజాం నవాబును వారి తాబేదారులను తురిమి కొట్టబం జరిగిందని తద్వారా నిజాం నవాబు కేంద్ర ప్రభుత్వానికి లొంగినోచారు తప్ప మరెవరి పాత్ర లేదన్నారు. సెప్టెంబర్ 17 వ తేదీని అధికారికంగా నిర్వహించడం ఆహ్వానిస్తున్నాయు కానీ ప్రజా పాలన అనే పేరు పెట్టడమే సరైన విధానం కాదు అన్నారు. విలీన దినోత్సవం పేరుతోని నిర్వహించి నాటి పోరాట యోధులను స్మరించుకోవాలని కూమ్యూనిస్ట్ పార్టీలను ఆనాయకులను కూడా ఆహ్వానించాల్సి ఉండే అన్నారు. నాటి పోరాటం లో ఏ మాత్రం పాత్ర లేపి బిజేపి పార్టీ ఈ కార్యక్రమాన్ని హైజాక్ చేసి కమ్యూనిస్ట్ పోరాటాలను భావితరాలకు తెలువ కుండా చేయడానికి ప్రమత్నించడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం అనాడు మఖ్దూమ్, రావి నారాయణ రెడ్డి బద్దం ఎల్లా రెడ్డి తదితరుల నాయకత్వంలో హిందువులు ముస్లింలు కలసి పోరాడారన్నారు. నిజాం రాజ్య అరాచక ఆగడాలను వెట్టి చాకిరి బానిసత్వానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన జరిగిన పోరులో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి పెట్టారన్నారు, 10 వేల గ్రామాలను విముక్తి చేయడం జరిగింది. తెలిపారు. నిజాం సైన్యానికి వ్యతిరేకంగా జరిగిన పోరులో నాలుగున్నర వేల కమ్యూనిస్టు వీర యోధులు వీరమరణం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా సభ్యులు అశన్న, కాశీం, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, రైల్వే పాషా, రైతు సంఘం నాయకులు హమాలీ ట్రాన్స్పోర్ట్ కార్మికులు మస్తాన్ ధర్మన్న తిమ్మప్ప వెంకటేశు ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రత కోసమే షిటీమ్ నిరంతరం కృషి

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న షిటీమ్ సభ్యులు

గద్వాల సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: మహిళల భద్రత కోసమే షిటీమ్ నిరంతరం కృషి చేస్తుందని, వేధింపులకు గురవుతున్న మహిళల కోసం ఎల్లవేళల ఫోన్ నెంబరు అందుబాటులో వుంటుందని షిటీమ్ సభ్యులు అన్నారు. మంగళవారం షీటీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఎలాంటి వేదింపులకు గురైప వెంటనే షిటీమ్ నం 8712670312 కు కాల్ చేసి సమచారం అందిస్తే వేధించే వారిభరతం పడతామని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామనీ షిటీమ్ సభ్యులు కళాశాల విద్యార్థినులకు తెలిపారు. జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు పోలీస్ షిటీమ్ బృందం గద్వాల్ పట్టణంలోని వాగ్దేవి కళాశాల విద్యార్థినులకు షిటీమ్ సేవల గురించి పలు సూచనలు చేశారు. వేదింపులకు గురై నప్పుడు షిటీమ్‌ను సంప్రదించాల్సిన ఆవశ్యకత, విద్య ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. మహిళలు రక్షణ కోసం షిటీమ్ ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన ర్యాగింగ్ చేసిన కఠినచర్యలు ఉంటామనిస్కూల్లో, కళాశాలలో, బస్టాప్ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షిటీమ్ పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670312 కు ఫోన్ చేయాలని , లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. అలగే వేధింపుల రకాలు, షిటీమ్ ను అప్రోచ్ అయ్యే విధానను, గుడ్‌టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలియజేశారు. విద్యా ఆవశ్యకత గురించి తెలియజేసి బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాల గురించి, పొక్సో కేసుల నమోదు, శిక్షల గురించి వివరించారు. మహిళలు, బాలికలు సురక్షితంగా ఉండుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తల ను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ మహేంద్ర, షిటీమ్ సభ్యలు శేషన్న దివ్యవాణి, హన్మంతు, లోకేశ్వరీ, విద్యార్థినిలు పాల్గొన్నారు.

సమావేశంలో హాజరైన విద్యార్థినులు

బిజెపి పోరాట ఫలితమే..

విమోచన దినోత్సవంలో మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్‌రెడ్డి

రక్తదానం చేస్తున్న బిజెపి నాయకులు

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 17 ప్రభాతవార్త : తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం పేరుతో ప్రభుత్వం సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించడం బిజెపి పోరాట ఫలితమేనని బిజెపి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ విముక్తి కోసం అనేక మంది తెలంగాణ వీరులు అమరులయ్యారని వారి త్యాగాలను పోరాటాలను ప్రతి ఏటా స్మరించుకుంటూ 17 సెప్టెంబర్ నాడు తెలంగాణ విమోచన దినోత్సవంను బిజెపి నిర్వహించడం జరుగుతుందన్నారు. భారత హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇండియాను ఆర్మీని తెలంగాణకు పంపించి, ఆపరేషన్ పోలో పేరుతో భారత యూనియన్‌లో విలీనం చేసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ఈ రోజుకు మరో చరిత్ర ఉంది. ప్రధాని నరెంద్రమోడీ జన్మదినం కావడం విశేషమన్నారు. ఈ సందర్భంగా పలువురు రక్తదానం చేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యరాలు క్రమశిక్షణ కమిటి రాష్ట్ర సభ్యులు పద్మజారెడ్డి, సీనియర్ నాయకులు బరుసు రాజేందర్‌రెడ్డి, కృష్ణవర్ధన్‌రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి నాగిని రమేష్‌కుమార్,కొత్తకోట కిరణ్‌కుమార్‌రెడ్డి, పద్మ వేణి, నిరంజన్‌అమ్మ,నాయకులు క్రిస్టియన్‌నాయక్,అచుగట్ల అంజయ్య, చెన్నవవీరయ్య, రామాంజనే యులు, కోస్గి సతీష్‌కుమార్, కొండయ్య,శ్రీరాములు, ఎడ్ల కృష్ణయ్య, యువమోర్చా జిల్లా అధ్యక్షులు తిరుపతి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీరెడ్డి,రాచాల శ్రీధర్,కె.చంద్రశేఖర్,గోవిందనాయక్, పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత

మోడీ జన్మదిన వేడుకల సందర్భంగా వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ

జడ్చర్ల,సెప్టెంబరు 17 ప్రభాతవార్త: భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ 74వ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళ వారం జడ్చర్ల మున్సిపాలిటీలో హౌసింగ్ బోర్డు కాలనీలో రూలర్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. భారతదేశ భవిష్యత్తు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన నవ భారత నిర్మాత కోట్లాది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహా నాయకుడు అని కొనియాడారు. ప్రధాన మంత్రి నరెంద్రమోడీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్థించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సామల నాగరాజు, అసెంబ్లీ కో కన్వీనర్ సామల నర్సింహులు, జిల్లా అధికార ప్రతినిధి బాలవర్ధన్‌గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజశేఖర్‌రెడ్డి, కిసాన్‌మోర్చా అధికార ప్రతినిధి బుక్క నవీన్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, మల్లేష్, శేఖర్, మహేష్, తిరుపతయ్య, దోజర్ శివ, అంజలి బాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పతకం సాధించిన క్రీడాకారునికి ఘన సన్మానం

కోయిల్‌కొండ,సెప్టెంబరు 17 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ముసాయిబ్ అహ్మద్ హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీలలో విజయం సాధించి రాష్ట్రస్థాయి కాంస్యపతకం సాధించడంతో ఆ క్రీడాకారున్ని మండల అభివృద్ధి అధికారికాళప్ప,పాఠశాల ప్రధానోపాధ్యాయులువెంకట్‌జీ మంగళ వారం పాఠశాలలో జరిగిన సమావేశంలో క్రీడాకారున్ని పూల మాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రీడాకారులు ప్రతినిత్యం నూతనోత్సాహంతో క్రీడా రంగంలో ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. క్రీడా కోటలో ఉద్యోగాలు సైతం పొందవచ్చు అన్నారు. విద్యార్థుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయాలని అన్నారు. క్రీడా రంగంలో రాష్ట్రస్థాయి కాంస్య పతకం అందుకున్న క్రీడాకారున్ని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మొగులాల్ అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చరిత్రను వక్రీకరిస్తే ప్రజలే బుద్ధి చెప్తారు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ

సిపిఎం పార్టీ విస్తృత సమావేశంలో మాట్లాడుతున్న జాన్ వెస్లీ

వీపనగండ్ల సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : సిపిఎం వనపర్తి జిల్లా మూడవ మహాసభల సందర్భంగా వీపనగండ్ల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సిపిఎం మండల కార్యదర్శి డి.బాల్‌రెడ్డి అధ్యక్షతన ఆహ్వాన సంఘం ఏర్పాటుకై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ హాజరై వీర తెలంగాణ సాయుధ పోరాట విశిష్టతను గురించి అదే విధంగా సెప్టెంబర్ 17 గూర్చి ఈ సందర్భంగా వారు మాట్లాడారు సభ ప్రారంభం కన్నా ముందు సిపిఎం పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భూమి కోసం,భూక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ పోరాటాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా సాగించిన పోరాటాల చరిత్రను బీజేపీ వక్రీకకరించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ముస్లీం , హిందువులకు మదన్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తున్నారని ఆగ్రహం,వ్యక్తం చేశారు. కమ్యూనిస్టుల సారథ్యంలో సాగిన ఈ మహోన్నత పోరాటంలో ఎందరో అమరులయ్యారని తెలిపారు. తెలంగాణ రైతాంగ పోరాటం దేశంలోభూ సంస్కరణలకు దారిచూపించిందన్నారు. సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.డి జబ్బార్ మాట్లాడుతూ ...వీర తెలంగాణ పోరాట స్ఫూర్తితో నేటికి కమ్యూనిస్టుల అండతో ప్రజలు అనేక ఉద్యమాలు చేస్తున్నారని అన్నారు. ఎప్పటికి కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన ఉంటుందని స్పష్టం చేశారు. ఓటు బ్యాంకు రాజకీయాలు కాకుండా ప్రజా సమస్యలపై గళమెత్తి అలుపెరగని పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సిపిఎం అని తెలిపారు. వీపనగండ్ల ఈ ప్రాంతలో సిపిఎం పార్టీ పేదలకు అండగా ఉంటూ అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. అందుకూ ఇక్కడ సిపిఎం పార్టీ వనపర్తి జిల్లా మూడవ మహాసభలను నిర్వహించాలని జిల్లా కమిటీ తీర్మానంచేయడం జరిగిందనిఆయన కార్యకర్తలకు తెలియజేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, మేకల ఆంజనేయులు ,జి ఎస్ గోపి, కెసిఆర్ నాయకులు తుంకుంట భాస్కర్ రెడ్డి, నాగిరెడ్డి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండ్ల రాజు, ఎం.కృష్ణయ్య, మహబూబ్‌పాషా,బాల్య నాయక్, రమేష్, అజయ్ సిపిఎం పార్టీ నాయకులు మురళీ ఈశ్వర్,సిహెచ్ వెంకటయ్య, ఆశన్న ,వెంకటేశ్వర్ గౌడ్ ,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వెల్ఫర్ బోర్డు సంక్షేమ పథకాలను ప్రభుత్వమే కొనసాగించాలి

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటయ్య

కొత్తకోట సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : బిల్డింగ్ వర్కర్స్‌కు సంబంధించిన వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలను ప్రభుత్వమే కొనసాగించాలని భవన నిర్మాణా తాపీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కే వెంకటయ్య డిమాండ్ చేశారు. మంగళవారం అమడబాకుల గ్రామంలో బిల్డింగ్ వర్కర్స్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమ పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కు ఇవ్వద్దని అన్నారు. టెండర్ల ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీలకు వెల్ఫేర్ బోర్డును ఇవ్వాలని తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సూచించారు. ఈ నెల 18వ తేదీన చేపట్టిన కలెక్టర్ కార్యాలయము దగ్గర ధర్నాలో పెద్ద సంఖ్యలో కార్మికులందరూ పాల్గొనాలని కోరారు. ప్రభుత్వం కార్మికుల సమస్యను పరిష్కరించకపోతే ఈనెల 23న చలో హైదరాబాద్ లేబర్ ఆఫీస్ దగ్గర పెద్ద సంఖ్యలో తరలివచ్చి ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ ను వెంటనే నిధులను విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ తాపీ కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు రవికుమార్, కార్యదర్శి బాలరాజు, సహాయ కార్యదర్శి కే సైదులు, కే శ్రీను, ఎం సైదు ,టీ నాగరాజు, రామస్వామి, ఎస్ బజార్, పి విష్ణు ,లచ్చన్న, మన్యం, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

వీపనగండ్ల సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : మండల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కే రాణిని మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు ముంత మల్లయ్య యాదవ్ బీఆర్ఎస్ నాయకులు పూల బొకే శాలువతో సన్మానించారు. మండలం ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటివరకు పోలీస్ స్టేషన్ కు మహిళ ఎస్సై గా ఎవరు రాలేదని ,మారుమూల ప్రాంతమైన వీపనగండ్ల పోలీస్ స్టేషన్ కు మహిళ ఎస్సై గా రావడం మండల ప్రజలకు సంతోషంగా ఉందని మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు ముంత మల్లయ్య యాదవ్ అన్నారు. శాంతి భద్రతల విషయంలో పూర్తిగా సహకరిస్తామని నాయకులు ఎస్సై కి వివరించారు. కార్యక్రమంలో యువనాయకులు ముంత శివ యాదవ్, ఎన్ క్రాంతి ,సాయి,కృష్ణ, మీసాల శివ, వీరబాబు, శేఖర్,మహేష్, కర్ణాకర్, తదితరులు ఉన్నారు.

భూత్పూర్‌లో తైబజార్ వసూళ్లను నిలిపివేయాలని వినతి

భూత్పూర్,సెప్టెంబర్ 17,ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తైబజార్లు రద్దు,ఐడెకరాలలో స్మశాన వాటిక ఏర్పాటు వంటి అంశాలు అమలుకు చర్యలు చేపట్టాలని కోరుతూ దేవరకద్రఎమ్మెల్యే జిమధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) మంగళవారంజిల్లా కలెక్టర్‌విజయేంద్ర బోయికివినతిఅందజేశారు. భూత్పూర్ పట్టణంలో అనునిత్యం తైబజార్ వసూలు చేస్తున్నారని, ఇది వెంటనే నిలిపివేయాలని ఎమ్మెల్యే జీఎంఆర్ కలెక్టర్‌ను కోరారు. ఎమ్మెల్యే జీఎంఆర్ వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ ఉన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి

చిన్నచింతకుంట,సెప్టెంబరు 17 ప్రభాతవార్త: భగవాన్ విశ్వకర్మ జయంతిని విశ్వబ్రాహ్మణులు మంగళవారం అత్యంత వైభవంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణులు భగవాన్ విశ్వకర్మ చిత్రపటం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భగవాన్ విశ్వకర్మ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని మండల విశ్వబ్రాహ్మణుల సంఘం నేతలు తెలిపారు. ప్రభుత్వం ఆధునికపరికరాలకై సబ్సిడిపైబ్యాంకు రుణాలు అందించి విశ్వబ్రాహ్మణులను అందుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కొన్నూరు శ్రీనివాస్‌చారి, సుదర్శనచారి, శ్రీనివాస్‌చారి,భాస్కరాచారి, భానుమూర్తిచారి, మెకానిక్ వెంకటేష్‌చారి, ఆంజనేయులుచారి, గోపాల్‌చారి, వేణుగోపాలచారి, వేణుచారితో పాటు మహిళలు పాల్గొన్నారు.

మునగాలలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం

ఇటిక్యాల సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : మండల పరిధిలోని మునగాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో మహమ్మద్ హజార్ మోహియుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులతో మానవహారం చేపట్టి ప్రతిజ్ఞ చేయించారు. అలాగే మాకే నామ్ ఎక్‌పేడ్ కార్యక్రమంలో భాగంగా మునగాల ఇటిక్యాల మొక్కలను నాటారు. ఉపాధి ఏపీఓ శివ జ్యోతి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీలు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులదే విరోచిత పోరాటం

అమరచింత సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులే విరోచిత పోరాట త్యాగమని సిపిఐ మండల కార్యదర్శి, అబ్రహం అన్నారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలోని సిపిఐ జండా కట్ట దగ్గర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంలో కమ్యూనిస్టులు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి భూమి లేని పేదలకు 10 లక్షల ఎకరాలు భూమిని పేదలకు పంపిణీ చేసిన ఘనత కమ్యూనిస్టులదేనని ఆయన అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం కమ్యూనిస్టు పార్టీ ల పాత్రను మభ్యపెట్టడానికి మతతత్వ పార్టీలు తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరించడానికి మత విద్వేషాలు సృష్టిస్తున్నారని ఆయన విమర్శించారు.ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కకమ్యూనిస్టులు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐపట్టణ కార్యదర్శి, భాస్కర్ శ్యాం సుందర్ రఘు, లక్ష్మీ నారాయణకుమార్, గీతమ్మ, వరలక్ష్మీ, మల్లేష్, వెంకటేష్,కృష్ణయ్య,అంజి, రాజన్న, ఇజ్రాయిల్, బాలస్వామి,కథలప్ప ,తిరుపతి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పెయింటర్ మృతి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి,సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీకి చెందిన మొహమ్మద్ ఖాజా(30) కొల్లాపూర్ చౌరస్తా సమీపంలోని కృష్ణయ్య అనే వ్యక్తి ఇంటి వద్ద పెయింటింగ్ పనులు చేస్తుండగాఇంటికి ఆనుకొని ఉన్నవిద్యుత్ తీగలు ప్రమాదవశాత్తు తగలడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కౌన్సిలర్ నిజాం విద్యుత్ శాఖ అధికారులకు సమాచరమందించి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఘనంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవం

అమరచింతలో బిజెపి ఆధ్వర్యంలో భారత్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

అమరచింత సెప్టెంబర్17 ప్రభాతవార్త: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు మంగళవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి జండా కట్టా దగ్గర భారత్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు మెరువ రాజు, బిజెపి పట్టణ అధ్యక్షులు ,క్యామ భాస్కర్,ఎస్ వెంకటేశ్వర్లు , మరాఠీ అశోక్ కుమార్, కేక్ కట్ చేసి ప్రభుత్వ ,ప్రైవేటు హాస్పిటల్లో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు.అలాగే బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెబ్బేరు సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: పెబ్బేరు పట్టణంలో మంగళవారం ప్రపంచం మెచ్చిన నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు వేమారెడ్డి అన్నారు. ఆయన జన్మదిన సందర్భంగా పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్లు ,పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ రజాకార్లను ఎదురుడ్డి నిలబడిన తెలంగాణ అమరవీరులకు జోహార్లు,పోరాడి సాధించుకున్న తెలంగాణలో తెలంగాణ విమోచన దినోత్సవం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడంచాలా దురదృష్టకరం బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ విమోచన దినోత్సవం తెలంగాణమొత్తం ఒక పండుగ వాతావరణంలో రాష్ట్రంలో అధికారికంగా నిర్వహిస్తుంది.స్థానిక ఎన్నికల్లో బిజెపి పోటీ చేసి తమ సత్తాను చాటుతామని అన్నారు. ఈ కార్యక్ర మంలో భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గౌని మేమారెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు రామకృష్ణ,పెబ్బేరు టౌన్ బిజెపి అధ్యక్షులు కంచ ఆంజనేయులు, వేణు, నరసింహ నాయుడు,రంగన్న గౌడ్,అరుణ్, శ్రీకాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా దేవరకద్ర, కౌకుంట్ల పిఆర్‌టియు టిఎస్ ఎన్నికలు

పిఆర్‌టియు టిఎస్ కమిటీ ఎన్నిక

దేవరకద్ర, సెప్టెంబరు 17 ప్రభాతవార్త : పిఆర్‌టియు టిఎస్ దేవరకద్ర కౌకుంట్ల మండల శాఖ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. దేవరకద్రలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన దేవరకద్ర, కౌకుంట్ల మండలాల సర్వసభ్య సమావేశానికి జిల్లా అధ్యక్షులు జి. నారాయణగౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నారాయణగౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పిఆర్‌టియు అగ్రస్థానంలో ఉందనిఅన్నారు. మండల నోడల్ అధికారి బలరాం, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం రమేష్ రాథోడ్, జిహెచ్ ఎం రామలింగం,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బుచ్చారెడ్డి,అశ్వినిచంద్రశేఖర్,కవిత, ఎన్నికల పరిశీలకులునాగేశ్వర్‌రెడ్డి,ఎన్నికల అధికారిమదన్ మోహన్ యాదవ్‌లు ప్రసంగించారు. అనంతరం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ, జిల్లా ఉత్తమ ఉపాధ్యా య అవార్డులు అందుకున్న వారిని ఘనంగా సన్మానించారు.

దేవరకద్ర అధ్యక్షులుగా అంజయ్య: పిఆర్‌టియు టిఎస్ దేవరకద్ర అధ్యక్షులుగా అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా రఘువర్ధన్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా సుందర్‌కుమార్, మహిళా ఉపాధ్యక్షులుగా ఎస్.కల్పన, కార్యదర్శిగా బి.కురుమూర్తి, మహిళ